ఆదిలాబాద్-మంచిర్యాల

సూర్య

తెలుగు దినపత్రిక


www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 16 నవంబర్ 2024 , పేజీలు 07



## బిర్సా ముండా స్ఫూర్తితో ముందుకు సాగాలి




◆ గిరిజనుల హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయులను స్మరించుకోవాలి ◆సాంప్రదాయాలు గుర్తుండి పోయేలా కనకరాజు కృషి ◆ జిల్లాలో 102 గిరిజన గ్రామాలలో ఈ పథకం అమలు ◆జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

వివరాలు 2లో



## ఆదివాసి గిరిజనుల అభివృద్ధి దిశగా

# ధర్తీ ఆబ ఉత్కర్ష్ అభియాన్

## పథకం అమలు





● గిరిజన గ్రామాలలో మౌళిక సదుపాయాల కోసం

● దేశంలో 26రాష్ట్రాలు,4 కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ పథకం అమలు ● ఈ పథకం ద్వారా 63,843 గ్రామాలలో అమలు ● 700 పైగా గిరిజన తెగలకు చెందిన వారికి లబ్ది

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2 లో

## పెంబి మండలంలో కలకలం రేపుతున్న పులి సంచారం



- భయందోనలో మండల ప్రజలు
- పాద ముద్రలు సేకరించిన అటవీశాఖ
-మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పెంబి,నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా పెంబి మండలంలో పెద్దపులి సంచారం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. మండలంలోని బుర్కా రేగడి లో ఎద్దును చంపి తిన్న బెబ్బులి తర్వాత ఖానాపూర్ మండలం లోని పెంబికి అనుకొనే ఉన్న రాజురా,బావాపూర్ అటవీ ప్రాంతంలో దూడపై దాడికి ప్రయత్నించింది.తాజాగా పెంబి మండల కేంధ్రానికి పక్కనే ఉన్న పెంబి తండా గ్రామ శివారు ప్రాంతాలలో గ్రామస్తులకి కనిపించడం తీవ్ర భయందోళనకు గురించేస్తుంది.పులి సంచారంపై సమాచారం



తెలుసుకున్న అటవీ అధికారులు, పెంబి ఎస్సై సాయి కుమార్ పులి సంచరించిన ప్రదేశానికి వెళ్లి పులి పాద ముద్రలను సేకరించారు. దీనిపై స్పందిస్తూ పెంబి రెంజ్ అటవీ అధికారి రమేష్ రావు ప్రకటన విడుదల చేసారు.మండల అటవీ ప్రాంతాలలో, గ్రామ శివారు ప్రాంతాలలో పెద్ద పులి సంచరిస్తున్న నేపథ్యంలో మండలంలోనీ ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెండు, మూడు రోజుల పాటు పంట పొలాలకు అటవీ ప్రాంతానికి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఇందులో డిప్యూటీ రేంజ్ అధికారి ప్రతాప్ నాయక్, బీట్ అధికారి స్రవంతి, అటవీ సిబ్బంది లాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సంచార మెడికల్ యూనిట్ ప్రారంభం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వం భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని ప్రారంభించిన ప్రధానమంత్రి దర్తీ ఆబ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన సంచార మెడికల్ యూనిట్ ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ లతో కలిసి ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమంలో భాగంగా సంచార మెడికల్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన నూతన పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా 1 వేయి సంచార మెడికల్ యూనిట్లను ప్రారంభించడం జరిగిందని, ఈ క్రమంలో జిల్లాకు కేటాయించిన మెడికల్ యూనిట్‌ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ యూనిట్ వాహనంలో 1 వైద్యాధికారి,సిబ్బంది ఉంటారని,జిల్లాలోని 21 గిరిజన గ్రామాలలో ఈ వాహనం సంచరిస్తూ గిరిజనులకు అవసరమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ కార్డులు అందించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై గిరిజనులకు అవగాహన కల్పించడం జరుగుతుందని,వారి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత, వైద్యాధికారి అనిల్, పర్యవేక్షకులు విశ్వేశ్వర్ రెడ్డి, డి. పి. ఓ. ప్రశాంతి, జిల్లా మాస్ మీడియా అధికారి బొక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

-ధాన్యం, పత్తి పంట కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దు.

-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలి-రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

4 లో



## సుదీర్ఘ చరిత్ర ఉన్న సింగరేణికి తెలంగాణలోని బొగ్గు బ్లాకులను కేటాయించాలి

- శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను వేలం నిర్వహిస్తే మరో ఉద్యమం - మా గనులు మాకే కావాలని సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

వివరాలు 4లో

సూర్య
శనివారం 16 నవంబర్ 2024

# ఆదివాసి గిరిజనుల అభివృద్ధి దిశగా ధర్తీ ఆబ ఉత్కర్ష్ అభియాన్ పథకం అమలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆదివాసి గిరిజనుల అభివృద్ధి దిశగా ప్రధానమంత్రి ధర్తీ ఆబ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లైవ్ టెలికాస్ట్ విధానం ద్వారా ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, నోడల్ అధికారి వి.సీతారాం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం ధర్తీ ఆబా జనజాతీయ ఉత్కర్ష్ అభియాన్ నూతన పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గిరిజనుల అభివృద్ధిని కాంక్షిస్తూ వారికి మౌలిక వసతులు కల్పించేందుకు, గిరిజన నివాస ప్రాంతాలలో గిరిజనులకు నీళ్లు,ఆరోగ్యం,టెలికాం, విద్యుత్, గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాల కల్పన కొరకు పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా దేశంలోని 26 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలలోని 63 వేల 843 గ్రామాలలో 700 కు పైగా గిరిజన తెగలకు చెందిన 1 కోటికి పైగా కుటుంబాలు, 5 కోట్లకు పైగా గిరిజన జనాభా లబ్ధి పొందనున్నాయని, ఈ పథకం కొరకు 79 వేల 156 కోట్లు కేటాయించడం జరిగిందని, 17 మంత్రిత్వ శాఖల సమన్వయంతో 25 ప్రాథమిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అత్యంత మారుమూల, ఆయా సేవలు దరిచేరని గిరిజన ప్రాంతాలకు కీలక సేవలను విస్తరించడం, ప్రభుత్వ ప్రయత్నాలను




ఏకీకృతం చేసి అడ్డంకులను అధిగమించడంతోపాటు ప్రభావవంతమైన మార్పు కోసం ఏకీకరణను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన సాధికారత, వికసిత భారత్ లో భాగంగా 20 లక్షల పక్కా గృహాలు, 2.35 లక్షల కుటుంబాలకు సౌర విద్యుత్, 1 వేయి సంచార మెడికల్ యూనిట్లు, 2 లక్షల లబ్ధిదారులను ఎఫ్. ఆర్. ఎ. పట్టాదారుల స్థిర వ్యవసాయం దిశగా ప్రోత్సహించడం, 1 వేయి గిరిజన గృహ నివాసితులకు స్వదేశీ దర్శన్, 25 వేల కిలోమీటర్ల పొడవైన రహదారులు, ఎఫ్ ఆర్ ఏ, జాతీయ సికిల్ సెల్ మిషన్, అంగన్వాడి సేవలు, మత్స్య సంపద యోజన, జల్ జీవన్ మిషన్, జన ఆరోగ్య యోజన, సమగ్ర శిక్ష అభియాన్, టెలికాం సాంకేతిక అభివృద్ధి నిధి, నైపుణ్య భారత మిషన్ ఇతర అనేక పథకాల ద్వారా దేశాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎ. టి. డి. ఓ. పురుషోత్తం, ఎ. సి. ఎం. ఓ. రాజమౌళి, గిరిజన ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హెచ్.డబ్ల్యు.ఓ. ఉపాధ్యాయులు, గిరిజన నాయకులు, పాఠశాలల కళాశాలల విద్యార్థులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-4 పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**
కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం టీజీపీఎస్సీ గ్రూప్-4 పరీక్షలను నిర్వహించబోవు సిబ్బందికి శిక్షణను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 17, 18 తేదీల్లో (ఆది సోమవారాల్లో) జరగబోవు గ్రూప్-4 పరీక్షలను ఎటువంటి లోటు పాట్లు లేకుండా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క ఇన్విజిలేటరు, ఇతర అధికారులు నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద భద్రత విధులు నిర్వహించబోవు సిబ్బంది ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష కేంద్రం లోనికి అనుమతించాలన్నారు. అభ్యర్థియొక్క గుర్తింపు కార్డులోని ఫోటోతో సహ ఇతర వివరాలను సరిచూసిన తర్వాతనే అభ్యర్థిని పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలన్నారు. పరీక్ష రాయబోవు అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష సమయంలో అభ్యర్థులకు ఏవైనా అనారోగ్య సమస్యలు తలెత్తినట్లయితే ప్రథమ చికిత్స నిర్వహించడానికి వీలుగా అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.





ప్రశ్నాపత్రాలు పరీక్ష కేంద్రాల్లోనికి తరలించే సమయంలో, పరీక్ష పూర్తయిన తర్వాత ఓఎంఆర్ పత్రాలు తరలించే సమయంలో పటిష్ట భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 24 పరీక్ష కేంద్రాల్లో 8124 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మాత్రమే అభ్యర్థులను పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించాలని తెలిపారు. నిమిషం నిబంధన అమలులో ఉన్నందున 9.30 నిమిషాల తర్వాత ఏ ఒక్క అభ్యర్థిని పరీక్ష కేంద్రంలోనికి అనుమతించకూడదన్నారు. పరీక్ష నిర్వహణకు మొత్తం జిల్లాలో 24 మంది ముఖ్య పర్యవేక్షకులు, 26 మంది పరిశీలకులు, 24 మంది శాఖాధికారులు, 10 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 338 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, 63 మంది ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించామన్నారు. అభ్యర్థులకు పరీక్ష కేంద్రాల్లోనికి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాలలోని పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాల్లోని మూసివేసి 144 సెక్షన్ ను అమలుపరచాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, పరీక్షల కోఆర్డినేటర్ ఆర్జీ రెడ్డి, చీఫ్ సూపర్డెంట్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిర్సా ముండా స్ఫూర్తితో ముందుకు సాగాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిది 15 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**
నవంబర్ 15,2024: బిర్సా ముండా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో బిర్సా ముండా 150 వ జయంతి పురస్కరించుకొని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో గిరిజన గౌరవ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అటవీ





శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ , ట్రైబల్ వెల్ఫేర్ చీఫ్ ఇంజనీర్ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, శిశు సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ తో కలిసి మొదట జ్యోతి ప్రజ్వలన చేసి బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసిన అర్పించారు. బీహార్ నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయులను స్మరించుకోవాలని గుర్తు చేశారు. జల్ జంగల్ జమీన్ కోసం ఈ ప్రాంతంలో కొమురం భీం పోరాట స్ఫూర్తి ఉంది అన్నారు. గిరిజనుల చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. గుస్సాడి కళను ప్రపంచానికి చాటిన పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వర్గీయులు కనకరాజును కూడా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సాంప్రదాయాలు గుర్తుండి పోయేలా కనకరాజు కృషి ఉందని గుర్తుచేశారు. గిరిజన ప్రాంతాల్లో తాగునీరు, రోడ్డు సౌకర్యం కల్పించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తామని తెలిపారు. గిరిజన సాధికారత వికసిత భారత్ లో భాగంగా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకంలో గిరిజన సంక్షేమం కోసం సంకల్పంతో ఆచరణ దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. జిల్లాలో 102 గిరిజన గ్రామాలలో ఈ పథకం అమలవుతుందని తెలిపారు. పథకంలో ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ పక్క గృహాలు, గృహ విద్యుత్, ఆఫ్ గ్రిడ్ , నూతన సౌర విద్యుత్ పథకం, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన లో రహదారుల నిర్మాణం, జల్ జీవన్ మిషన్, జాతీయ ఆరోగ్య మిషన్, జాతీయ సికిల్ మిషన్ వ్యాధి ఆధికృత, అవగాహన కేంద్రాలు ఏర్పాటు, సమగ్ర శిక్షణ అభియాన్ వసతి గృహాలు, అంగన్వాడి సేవలు టెలికాం సాంకేతిక అభివృద్ధి ఇలా 20 అంశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అర్హులైన వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, అంగన్వాడీలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ,గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖానాపూర్ మండలంలో నెల వారి విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని బీర్నంది, సత్తెనపల్లి, పాతయెల్లాపూర్, గోసంపల్లె, ఇప్పమాడ, తర్లపాడు, అడవి సారంగాపూర్, సోమార్పేట్ అల్లంపల్లి, ఎర్ర చింతల్, రంగపేట, గోసంపల్లె, బావాపూర్ ( కే ) , గోడలపంపు, మరియు దిలవర్పూర్ గ్రామాల ప్రజలకు శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, కావున ఈ అంతరాయన్ని చింతిస్తూ, వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు తెలిపారు.

బీజేపీ సంస్థాగత ఎన్నికల

## కార్యశాల ఎన్నిక సమావేశం

**ముథోల్,15 నవంబర్ ,సూర్య మేజర్ న్యూస్ :**

ముథోల్ మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భారతీయ



జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షుడు కోరిపోతన్న అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముథోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్ పాల్గొని సంస్థాగత ఎన్నికల నియమావళి పోలింగ్ బూత్ కమిటీల అర్హత గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ బూతుల వారీగా శక్తి కేంద్రాలుగా గుర్తించి సంసాగత ఎన్నికల శక్తి కేంద్ర సహాయోగులను నియమించారన్నారు. మండలంలోని 35 పోలింగ్ బూతులలో ఎన్ని పోలింగ్ బూతులు అర్హత సాధించారో సమీక్ష చేసి మండల కమిటీలను ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయాలపై కార్యకర్తలకు సూచనలు అందించారని తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కోరి పోతన్న, ఎంపీటీసీ దేవోజి భూమేష్, సీనియర్ నాయకులు తాటివార్ రమేష్, సంస్థాగత ఎన్నికల ఇన్చార్జీలు భూమేష్ ఉమేష్, మోహన్ యాదవ్, బతినోళ్ల సాయన్న, జీవన్, గంగారెడ్డి, శ్రీనివాస్, నరేష్, బోరిగం నాయకులు నర్సింగరావు, బీజేవైఎం మండల అధ్యక్షుడు సాయి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీర్స ముండా జయంతి వేడుకలు

**బోథ్, నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

సోనాల గ్రామంలో పూలే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు, ఆదివాసి ముద్దుబిడ్డ బిర్సముండా జయంతినిపురస్కరించుకొని వారి చిత్రపటానికి ఎ.ఎంసీ చేర్మెన్ బొడ్డు గంగారెడ్డి వారితో పాటు పూలే వెల్ఫేర్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గాజుల పోతన్న మాట్లాడుతూ బీర్స ముండా భారతదేశంలోనే మొట్టమొదట ఆదివాసి తెగ నుండి వారి హక్కుల కోసం బ్రిటిషర్లతో యుద్ధం చేసిన గొప్ప వీరుడని, 420 మంది సైన్యాన్ని పోగుచేసి విల్లులు బాణాలతో బ్రిటిష్ సైన్యంతో యుద్ధం చేసిన యుద్ధ వీరుడు బీర్స ముండా అని అన్నారు. ఆయన స్ఫూర్తి తో ఆదివాసి సమాజం ఐక్యంగా ఉంటూ తమ హక్కులను తమ సంస్కృతిని కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎంసీ చేర్మెన్ బొడ్డు గంగారెడ్డి పూలే వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి బత్తుల రమేష్, కార్యదర్శులు అమృత రావు పాటిల్, కసిరే పోతన్న, అనిల్, నాయకులు భూమన్న, ఇస్రు పటేల్ , శ్రీధర్, బాసెట్టి రమేష్ ,లోలపు పోశెట్టి, భోజన్న ,లాలూ రామ్ , భీమ్ రావ్ పాటిల్,తదితరులు పాల్గొన్నారు.

### బిర్సాముండా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**ఉట్నూర్,15నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఉట్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ గిరిజన దివస్ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు రమేష్ మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా గొప్ప స్వాతంత్ర సమరయోధుడు ఆదివాసి ముద్దుబిడా నాటి సమరంలో మతమార్పిడులకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. ఆదివాసి అటవీ జాతుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు వారు జార్ఖండ్ రాష్ట్రంలో తొలి స్వతంత్ర సమరయోధుడు ఆదివాసి బిడ్డగా పేరు ప్రఖ్యాతలు సంపాదించు కున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



మండలంలో కొనసాగుతున్న

## సమగ్ర కుటుంబ సర్వే

**కడెం,నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ



సర్వేలో భాగంగా మండలంలో నిర్వహిస్తున్న సర్వే కొనసాగుతుందని అధికారులు తెలిపారు. మండలంలోని మాసాయిపేట గ్రామంలో శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వే ను నిర్వహించారు. గ్రామంలో ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా అన్ని కుటుంబాలను సర్వే నిర్వహించామన్నారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని ఎన్యుమారేటర్లు కోరారు. ఎలాంటి అపోహలకు పోవద్దని సర్వే సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారి ఉపాధ్యాయుడు బొమ్మిడి మహేష్, గ్రామస్తులు బుర్ర లింగగౌడ్, నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**జన్నారం, నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



జన్నారం మండలంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో గల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అదే విధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రేండ్లగూడ గ్రామంలో గల రామాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. అనంతరం ఉసిరి చెట్టు కింద సామూహిక వనభోజనాలు చేశారు.

కాంగ్రెస్ సేవాలాల్ శతాబ్ది ఉత్సవాలను

## విజయవంతం చేయాలి

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నీలకంఠేశ్వరరావు

**మంచిర్యాల టౌన్, నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాలాల్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం కు అధ్యక్షత వహించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాలాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నీలకంఠేశ్వరరావు మాట్లాడుతూ నవంబర్ 20వ తేది నా హైదరాబాద్ గాంధీ భవన్ లో జరగబోయే కాంగ్రెస్ సేవాలాల్ శతాబ్ది ఉత్సవాలకు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు ఎండీ హఫీజ్, రాజన్న, ఇందూరి గట్టయ్య,జంగు,ఉదయ్ కుమార్,కరీం, శ్రీనివాస్ గౌడ్,మొయినాలి, రాజశేఖర్,నిజాం, పాషా,వంశీ మోహన్, తదితరులు పాలుగోన్నారు.



## ఓంకార ఆశ్రమం ముసలమ్మ గుట్ట వద్ద

కార్తీకమాస ప్రత్యేక పూజలు

**చింతలమానేపల్లి, నవంబర్ 15,సూర్య్య మేజర్ న్యూస్**

మండలంలోని ఓంకార ఆశ్రమంలో అలాగే కర్జవెల్లి అటవీ



ప్రాంతంలో వెలసిన అతి పురాతన ముసలమ్మ గుట్ట శివాలయంలో శుక్రవారం కర్జవెల్లి, పలు గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు, మహిళా భక్తులు, ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు తులసి చెట్టుకు పూజలు నిర్వహించి, అతి పురాతన శివలింగానికి, రాధాకృష్ణులకు పండితులచే ప్రత్యేక పూజలు, దీపారాధన కార్యక్రమాలు చేసి పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## బాధిత కుటుంబ సభ్యులను

పరామర్శించిన ఆత్రం సుగుణక్క

**జైనూర్, నవంబర్ 15 ,సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండలం కేంద్రానికి చెందిన విట్టల్ బాగురావు సిందే



ఇటీవల గుండె నొప్పితే మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క వారి నివాసానికి వెళ్లి కుటుంభ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విట్టల్ బాగురావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సంతోష్ జాదవ్,శివాజి సిందే,కనక రాంజీ,దత్త శిందే,పవర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి అండగా ఉంటా

- ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మోర్తాటి వంశీ వాళ్ల తండ్రి అయిన మోర్తాటి విజయ్ కుమార్ ఆరోగ్యం బాగాలేకపోవడం కారణంగా హైదరాబాద్ లోని వెల్నెస్ హాస్పిటల్ అమీర్పేట్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. అదే విధంగా వారి కుటుంబానికి ఇతర కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆర్థిక సాయన్ని కూడా పంపడం జరిగింది . ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఖచ్చితంగా మా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులకు తెలిపారు. అదేవిధంగా మోర్తాటి వంశీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు శనిగారపు కమలాకర్ మాదిగ, వేల్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

**-రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**భైంసా టౌన్,నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బైంసా పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,అదనపు కలెక్టర్ కిషోర్ కుంవార్, రెవెన్యూ, ఇంజనీరింగ్,మార్కెటింగ్, వ్యవసాయ,పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు పట్టిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిశీలించి,పరిష్కరించాలని అధికారులను సూచించారు.జిల్లాలోని అటవీ, ప్రభుత్వ భూముల సర్వేను చేపట్టి, హద్దులను గుర్తించి,సంరక్షించాలని తెలిపారు.ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.సర్వే నిర్వహించిన వివరాలను రికార్డు రూపంలో సమర్పించాలన్నారు. వరి ధాన్యం,పత్తి పంట కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులు నష్టపోకుండా పంటల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు.ఇప్పటివరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సేకరించిన వరి ధాన్యం,పత్తి పంట, రైతుల ఖాతాల్లో జమ చేసిన డబ్బులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పంటలను అమ్మిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.రైతులు పండించిన ప్రతి గింజను తప్పకుండా కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. సన్న వడ్లపై క్వింటానుకు 500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్ముకోవాలని, రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఇప్పటివరకు జిల్లాలో పంపిణీ చేసిన రెండు పడక గదుల ఇండ్లు, పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇండ్లుకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉంటుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించి నిర్వహణ తీరును



అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఇప్పటివరకు జిల్లాలో నిర్వహించిన సర్వేకు సంబంధించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని జనాభా, కుటుంబాలు, ఎన్యుమరేషన్ బ్లాకులు,సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లకు సంబంధించి వివరాలు అధికారులు మంత్రికి వివరించారు.సర్వే లక్ష్యాలను ప్రజలకు అర్థమయ్యేటట్లు వివరించి సర్వేలో భాగస్వాములను చేయాలని సూచించారు.అనంతరం బైంసా పట్టణం సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనులు త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన వారికి ఇండ్లను అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం భైంసా పట్టణంలోని జిన్నింగ్ మిల్ ని సందర్శించి,పంటను అమ్ముకునేందుకు వచ్చిన రైతులు నష్టపోకుండా పంట నాణ్యత, తేమశాతానికి సంబంధించి వివరాలను తెలిపి అధిక లాభాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి,మార్కెటింగ్ ఎడి శ్రీనివాస్,డిఎస్ఓ కిరణ్ కుమార్,ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్,తహసిల్దార్ ప్రవీణ్, అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ చరిత్ర ఉన్న సింగరేణికి తెలంగాణలోని బొగ్గు బ్లాకులను కేటాయించాలి

**మందమర్రి,నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణలోని బొగ్గు బ్లాకులను ప్రభుత్వ రంగ బొగ్గు గనుల సంస్థ సింగరేణికి కేటాయించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18 నుండి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం తో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్ అధ్యక్షతన సింగరేణి సంస్థ మనుగడపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉందని దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యాఖ్యానించారు. మైన్స్ అండ్ మినరల్ డెవలప్మెంట్ యాక్ట్‌లోని సెక్షన్ 11ఎ/17ఎ ప్రకారం కేంద్రం వేలం జాబితా నుంచి బొగ్గు బ్లాక్‌ను తొలగించి సింగరేణికి కేటాయించాలని అన్నారు. శ్రావణపల్లి బొగ్గు గనిలో 11.99 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు భూగర్భ సర్వేలో తేలిందని, ఈ గని ని కోల్పోతే భారీగా నష్టపోతామని వక్తలు వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి బ్రతుకుతెరువు చూపిస్తున్న సింగరేణి పైన ప్రైవేటీకరణ కత్తి పెట్టి సింగరేణి ని నిర్వీర్యం చేయాలని కుట్రలకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. సింగరేణి సంస్థ ప్రభుత్వ ఆధీనంలో ఉండడం మూలంగానే జిల్లాలో ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు అనేక కొత్త ప్రాంతాలు బస్తీలు ఏర్పడి అభివృద్ధి జరిగిందనీ, మరోపక్క వ్యవసాయం, పరిశ్రమలు రావడానికి సింగరేణి సంస్థ ప్రధాన కారణం అని వారు స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులు, కుటుంబ సభ్యులతో పాటు సంస్థపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్న లక్షలాదిమంది కుటుంబాల్లో వెలుగులు నింపే సంస్థగా సింగరేణి నిలిచిందనీ, సింగరేణి ని, ఉద్యోగులను కాపాడే దిశగా పునరాలోచించి మార్పులు చేసి సింగరేణికి కొత్త గనులు అప్పగించేలా చూడాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, సింగరేణి ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో బొగ్గు బ్లాక్ లో కేంద్రం పరిధిలోకి వెళ్లాయని, ఇదే అదునుగా భావించిన బిజెపి మోడీ ప్రభుత్వం సింగరేణి సంస్థను, కార్మికులను, మరోవైపు పరోక్షంగా సంస్థపై ఆధారపడి జీవిస్తున్న వారిని రోడ్డుపాలు చేసేవిధంగా చేస్తుందనీ వారు కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. దీనిలో భాగంగానే సింగరేణికి కేటాయించాల్సిన శ్రావణపెల్లి బ్లాక్ ను వేలం పాటలో పెట్టి ఆదాని అంబానీలా చేతుల్లో పెట్టాలని చూస్తుందనీ విమర్శించారు. హైదరాబాదులో నిర్వహించిన వేలంపాటను విరమించుకొని సింగరేణి సంస్థకే శ్రావన్ పల్లి బ్లాక్ ను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి ప్రైవేట్ కరుణపై




సిపిఎం చేస్తున్న పోరాటానికి మద్దతు తెలుపుతూ రాబోయే కాలంలో కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు హెచ్చరించారు. సింగరేణి సంస్థను ఆధారి అంబానీల కంపెనీగా మారకుండా జరిగే పోరాటాలకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని వారు కోరారు. వేలం పాటలు, ప్రైవేటీకరణ కు నిరసిస్తు నవంబర్ 18 నుంచి సంతకాల సేకరణ చేసి రాష్ట్ర గవర్నర్ కు, కేంద్ర కార్మిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వాలని సమావేశాల్లో నిర్ణయించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి, ఐఆర్పిపి రాష్ట్ర నాయకులు కామిళ్ళ జయరావు, సింగరేణి ఉద్యోగ సంఘాల నాయకులు పార్వతి రాజిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కనికరపు అశోక్, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి డుర్కే మోహన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాగం శ్రీకాంత్, ఈదునూరి అభినవ్, సోషలిస్టు పార్టీ (ఇండియా) జిల్లా అధ్యక్షులు ముల్కల కనకయ్య, తోలు పరిశ్రమ సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్, బిఎస్పి చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్, చాట్లపల్లి అనిల్, సింగరేణి సంరక్షణ సమితి నాయకులు మంతెన రాజశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మొయ్య రాంబాబు, అంబేద్కర్ సంఘం నాయకులు పాత వీరస్వామి, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఎం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 4లో ఉద్యోగాలు సాధించిన మండల వాసులు

**జన్నారం,నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్:**








కష్టమైనా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చునే ఆలోచన అక్షరాల జన్నారం మండలానికి చెందిన ఏడుగురు యువకులు నిరూపించారు. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 4 ఫలితాల్లో మండలానికి చెందిన ఏడుగురు వ్యక్తులు ర్యాంకులు సాధించి ఉద్యోగం పొందడంతో ఆ




కుటుంబాల్లో హర్షాతిరేకాలు వెల్లువిరిశాయి. ఉద్యోగాలకు ఎంపికైన ఏడుగురిలో మహ్మదాబాద్ తిమ్మాపూర్ రేండ్లగూడ పొనకల్ దేవుని గూడా హాస్టల్ తండా మురిమడుగు గ్రామాలకు చెందిన వారు జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగం సాధించి మండలానికి వన్నె తెచ్చారు. మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన జాడి రాజ తిరుపతి, చెందిన అదేవిధంగా తిమ్మాపూర్ కు చెందిన కుకటికారి దుర్గాప్రసాద్, రేండ్లగూడ కు చెందిన మామిడిపల్లి రమణ, పొనకల్ పంచాయతీ గాంధీనగర్ కాలనీకి చెందిన నగురు అనిల్ కుమార్, దేవుని గూడాకు చెందిన సింగిరెడ్డి రణదీప్ రెడ్డి, హాస్టల్ తండాకు చెందిన లకావత్ రాజు, మురిమడుగు కు చెందిన ఎనగందుల మధుకర్లు ఉన్నారు. నగరు అనిల్ కుమార్ ఇటీవలే గ్రూప్ 1 పరీక్ష రాయగా ఈనెల 16 17 లో జరగనున్న గ్రూప్-2 గ్రూప్ 3 పరీక్షలు రాయనున్నట్లు కుటుంబ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఉద్యోగాలు సాధించిన వారంతా వెనక ముందు ఎలాంటి ఆస్తులు లేక నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడం విశేషం.

సూర్య
శనివారం 16 నవంబర్ 2024

## అభ్యర్థులు పరీక్షకు
# సకాలంలో హాజరు కావాలి
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న గ్రూప్ -3 పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్వాణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 15 వేల 38 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నోడల్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, పోలీస్ నోడల్ అధికారిగా బెల్లంపల్లి ఏ ఆర్ ఏ సి పి సుందర్, రీజియన్ కోఆర్డినేటర్గా నరేందర్ రెడ్డిలను నియమించడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, శాఖఅధికారులు,ఐడెంటిటీ,బయోమెట్రిక్ వెరిఫికేషన్, రూట్,జాయింట్ రూట్ అధికారులు,ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని, త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 2గంటలకు పరీక్ష కేంద్రానికి రావాలని, ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు,పాస్ పోర్టు,పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), నలుపు, నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు,కాలిక్యులేటర్,ఎనలాగ్/ డిజిటల్ గడియారాలు, బ్లూటూత్లను లోపలికి అనుమతించబడవని తెలిపారు. హాల్ టికెట్,వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్ష ఓ.ఎం.ఆర్. విధానం ద్వారా జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు.ఈ నెల 17న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ -1, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, 18వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-3 పరీక్షలు ఉంటాయని, ప్రతి పేపర్ 150 ప్రశ్నలు కలిగి 150 మార్కులకు ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం గదిలోని ఉండాలని, పరీక్ష రాసిన అనంతరం ఓ. ఎం. ఆర్. షీట్ లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.

## కేజీబీవిలో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**తిర్యాని,నవంబర్15,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి కె అంజయ్య పేర్కొన్నారు.కెజిబివి విద్యాలయంలో అటెండర్ పోస్ట్ ఒకటి ,అసిస్టెంట్ కుక్ పోస్టులు రెండు, స్కావెంజర్ పోస్ట్ ఒకటి ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అటెండర్ కు పదవ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని అసిస్టెంట్ కుక్ అలాగే స్కావెంజర్ పోస్టులకు ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, వీరు స్థానికులై 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 20 తేదీ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు కెజిబివి విద్యాలయం మాణిక్యాపూర్ లో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తుతో విద్యార్హత సర్టిఫికెట్ తో పాటు బోనఫైడ్, కుల ధృవీకరణ ,స్థానిక ధృవీకరణ పత్రాలు జతచేయాలని ,మొత్తం మూడు సెట్లు సమర్పించాలని ఆయన పేర్కొన్నారు.

## మెరిసిన విద్యా కుసుమం

**జన్నారం, నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

గురువారం రాత్రి వెలువడిన గ్రూప్ 4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన మురిమడుగు గ్రామానికి చెందిన ఎలగంధుల శ్రీనివాస్ ను స్థానిక మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ మరింత మంది యువకులు



కష్టపడి చదివి, ఉద్యోగాలు సాధించి, మన మండలానికి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు, మున్వర్ అలీ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రావు, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, పందిరి రవి, రాజ్ కుమార్ , ఎంఆర్డి, డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు, వివిధ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## ఇప్పలపల్లి రోడ్డు గుంతల పూడ్చివేత

**జన్నారం, నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం చింతలపల్లి పంచాయతీ పరిధిలో గల ఇప్పలపల్లి రోడ్డుపై ఏర్పడిన గుంతలను శుక్రవారం చింతలపల్లికి




చెందిన ఇప్ప రాకేష్ అనే వ్యక్తి సొంత ఖర్చులతో మొరం పోయించి, ట్రాక్టర్ తో గుంతలను పూడ్చివేయించారు. గత కొన్ని నెలలుగా రోడ్డుపై గుంతలు ఉండడంతో రాకపోకలకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఇప్ప రాకేష్ రోడ్డు పొడవునా ఏర్పడిన గుంతలు పూడ్చి వేయించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రాకేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఇప్ప రాకేష్ మాట్లాడుతూ ప్రజలు పడుతున్న బాధలను గుర్తించి తన వంతు సహకారం అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని అన్నారు. గత కొన్ని నెలలుగా రోడ్డుపై వాహనాలు కష్టంగా వెళ్తుండడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లు తన దృష్టికి రావడంతో, మొరం వేయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీలో ఏ సమస్య ఎదురైనా ప్రజలకు అండగా నిలుస్తూ తన వంతు సహకారం అందిస్తూనే వస్తున్నానని, మునుముందు రోజుల్లో సైతం అదే తరహాలో ముందుకు సాగుతానన్నారు.

## కన్నుల పండుగగా కార్తీకదీపోత్సవం

**ముధోల్: నవంబర్ 15 సూర్య మేజర్ న్యూస్**

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముధోల్ లోని శ్రీ జఠాశంకర్ ఆలయంలో భక్తిశ్రద్ధలతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి 1001 చేతితో చేసిన దీపాలను వెలిగించి దీపోత్సవమును వైభవంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కారేకర్ లక్ష్మీ వక్తగా విచ్చేసి కార్తిక పౌర్ణమి విశిష్టతను తెలియజేశారు.స్వస్తిక్, ఓంకారం , ఓం నమశ్శివాయ అను ఆకారంలో దీపాలను వెలిగించారు. ఈ దీపాలతో జఠాశంకర్ ఆలయంవెలుగులతో అందంగాఅందరికీఆకట్టుకునేలా కనిపించింది. కార్యక్రమంలో విద్యార్థులు,ఆచార్యులు, పోషకులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ శుభకార్యంలో
## బానోత్ గజానంద్ నాయక్

**నార్నూరు, నవంబర్ 15, సూర్య మెజర్ న్యూస్**

నార్నూర్ సహకార సంఘం డైరెక్టర్ దుర్గే కాంతారావు, మాజీ ఎంపీటీసీ దుర్గే రుక్మా బాయి దంపతుల నూతన గృహప్రవేశ శుభకార్యంలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. మహనీయుల చిత్రపటాలకు నమస్కరించి



కాంతారావ్ రుక్మా బాయి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవరావ్ లోఖండే, జేపీసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్,విటీడిఎ చైర్మన్ దిగంబర్ ఆడే, మాజీ ఎంపీటీసీ రమేష్ రాథోడ్, సాక్షి విలేకరి రాథోడ్ సంతోష్,అన్నా భావు సాఠె కమిటీ మండల అధ్యక్షులు కోర్రాల మహేందర్, శ్రీకాంత్ మోరే తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన

**భైంసా టౌన్,నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల



అధికారులతో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చర్చ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న సర్వేను పకడ్బందీగా కొనసాగించాలని తెలియజేశారు.భైంసా పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు.పత్తి జిన్నింగ్ మిల్లులను పరిశీలించి పత్తి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.

## ప్రభుత్వ ఉద్యోగాల్లో
## ఆదర్శంగా నిలుస్తున్న చిన్న గ్రామం

**నేరడిగొండ నవంబర్15 సూర్య మేజర్న్యూస్**

మండలంలోని చిన్న బుగ్గారాం గ్రామంలో ఉద్యోగుల ముల్లె ఏకంగా 83మందికి పైగా సర్కారు ఉద్యోగాల్లో ఉండి పేరొందుతున్నదని గిరిజన లంబాడిల ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు.శుక్రవారం రోజున లైవ్ అధ్యక్షులు మహేందర్ జధవ్ విలేకరులతో మాట్లాడుతూ చిన్న బుగ్గారాం గ్రామ రైతులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తు,చిన్నప్పటి నుంచి తల్లిదండ్రుల కష్టాలు చూసి ఇక్కడి యువత ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా చేసుకుని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఈ గ్రామస్తులు ఉద్యోగాల్లో ఉండడం సంతృప్తినిచ్చిందని అన్నారు.83 ఉద్యోగాలు సంపాదించిన ఘనత చిన్న బుగ్గారాం ఇలాంటి గ్రామని చూసి వేరే గ్రామం కూడా చిన్న బుగ్గారం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని,ఆదిలాబాద్ జిల్లాలో చిన్నబుగ్గారం చదువుల ముల్లె.. కొలువుల పల్లె అది మండలంలోని మారుమూల పల్లె 103 కుటుంబాలు ఉంటాయి.ఆ చిన్న పల్లెలో 89 మంది రైతులుంటే 83 మంది ఉద్యోగులు ఉండడం సంతృప్తినిచ్చిందని చెప్పారు.



సూర్య నేటి దినపత్రిక

శనివారం 16 నవంబర్ 2024

## వైకల్యం జయించి ఉద్యోగం సాధించి

### - గ్రూప్ 4 ఫలితాలలో ప్రతిభ చాటిన అందుడు

**తిర్యాణి నవంబర్ 15 సూర్య మేజర్ న్యూస్**



ఆయన పుట్టుకతోనే దృష్టి దోష సమస్యతో బాధపడుతున్నప్పటికీ చదువులో మాత్రం ఎప్పటికప్పుడు రాణిస్తూ పలువురు చేత హౌరా అనిపించుకునేవాడు.. వివరాల్లోకి వెళ్తే తిర్యాని మండలం చింతపల్లి గ్రామపంచాయతీకి చెందిన గాడి పెల్లి అంజయ్యకు ఇద్దరు కుమారులు. ఇద్దరు కుమారులు పుట్టుకతోనే దృష్టి దోష సమస్యతో బాధపడుతున్నప్పటికీ ఆయిన తండ్రి అంజయ్య ఎన్నో కష్టాలకు ఓర్చుకొని



ఇద్దరు కుమారులను ఉన్నత చదువులు చదివించాడు. అందులో పెద్ద కుమారుడైన గాడి పెల్లి సంతోష్. ఈరోజు వెలుబడిన గ్రూప్ 4 ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగం సాదించాడు. దీంతో అతని తల్లిదండ్రులతోపాటు అతని కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల్లో మునిగిపోయారు. ఈ సందర్భంగా మండలంలోని రాజకీయ పార్టీ నాయకులు మండల ప్రజలు సంతోష్ ను అభినందించారు. ఈ సందర్భంగా సంతోష్ సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ. ఏదైన సాధించాలనే తపన ఉంటే అంగవైకల్యం అడ్డు రాదని తెలిపారు. తన తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు అందించిన ప్రోత్సాహంతోనే తను గ్రూప్ 4 లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించానని తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

**వాంకిడి నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండలంలోని ఇందాని గ్రామానికి చెందిన చాపై ప్రకాష్ రేకుల ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. స్థానికులు, కుటుంబ సబ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాష్ దంపతులు శుక్రవారం ఉదయాన్నే పొలంలో పత్తి ఏరడానికి వెళ్లిపోయారు. వారి 5 సంవత్సరాల కూతురు. 2 సంవత్సరాల కుమారుని పక్కనే ఉంటున్న నాన్నమ్మ ఇంట్లో వదిలి వెళ్లగా ఇంట్లో ఎవరు లేరు. మద్యాహ్నాం 3 గంటల సమయంలో ఇంట్లో ఆకస్మత్తుగా పొగలు కమ్ముకోవడంతో చుట్టుపక్కల వారు గమనించి నిప్పులు ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ గత వారం రోజులుగా ఏరిన పత్తి ఇంట్లోనే ఉండటంతో మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు అగ్ని జ్వాలాలను అదుపు చేయలేకపోయారు. ఫైర్ ఇంజన్ రావడంలో ఆలస్యం అవ్వడంతో ఇంటి పక్కనే ఉన్న మిషన్ భగీరథ ట్యాంకు నుంచి వాల్ ఓపెన్ చేసి మంటలను విస్తరించకుండా స్థానికులు చర్యలు తీసుకున్నారు. పూర్తిగా మంటలు ఆర్పేసరికి ఇల్లు మొత్తం దగ్ధమైపోయింది. ఇంట్లో అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన 25 క్వింటాళ్ల పత్తి రూ. లక్ష నగదు, ఒకటిన్నర తులాల బంగారం, 12 తులాల వెండి. రెండు జెడ్లు, తదితరల వస్తువులు ఉండగా పూర్తిగా కాలిపోయాయని దంపతులు వాపోయారు. రెండు మేక పిల్లలను ఇంట్లోనే కట్టేసి వెళ్లగా మంటలు చెలరేగే సమయంలో స్థానికులు గమనించి బయటికి తీశారు. అప్పటికే మేక పిల్లల బూరు, కండ్లు కాలిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా రూ.5 లక్షల కంటే ఎక్కువే ఆస్తి నష్టం వాటిల్లిందని, వేరే కాపురం పెట్టి ఒక్క ఏడాది మాత్రమే అవుతుందని ఇంతలోనే గూడు అగ్నికి ఆహూతి అయిపోయిందని దంపతులిద్దరు కన్నీటి పర్యాంతమయ్యారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు. కాగా విద్యుత్ షాక్ సర్క్యూట్తోనే ప్రమాదం జరిగి ఉండొచ్చని కుటుంబ సబ్యులు, స్థానికులు అనుమానాలు. వ్యక్తం చేశారు.



## కుల గణన సర్వేకు గ్రామస్తులు అందుబాటులో ఉండాలి

**ముధోల్, నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

కుల గణన సర్వేకు గ్రామస్తులు అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో వివరాలను తెలియజేయాలని ఎంపీడీవో శివకుమార్



అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఎన్యూమెటర్లు ఇంటింటా తిరుగుతూ కులగణన సర్వేను చేస్తున్నారు. ముధోల్ లోని 3 వార్డులో ఎన్యూమెటర్ పోశెట్టి సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే వివరాలను నమోదు చేసుకుంటున్నారు. సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా కుటుంబాలకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సర్వేను పూర్తి చేయాలని కొనసాగాలి కొనసాగే విధంగా చూడాలని అన్నారు. ఈ సర్వేలో మాజీ వార్డ్ సభ్యుడు ఎంఏ ఆజిజ్ తో పాటు తదితరులున్నారు.

### మార్లవాయి గ్రామపంచాయతీలో

## బీర్సా ముండా జయంతి వేడుకలు

**జైనూర్ నవంబర్ 15 సూర్య మేజర్ న్యూస్**

కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండలం, మార్లవాయి గ్రామ పంచాయతీ కార్యాలయం యందు స్వాతంత్ర సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్ రావ్ మాట్లాడుతూ..

భారతదేశ స్వతంత్ర సంగ్రామం కోసం అలుపెరుగని పోరాటం చేసి చిన్న వయసులోనే అమరుడైన బీర్సా ముండా జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటుచేసి గ్రామసభలు ఏర్పాటు




చేయడం. జన జాతీయ దివస్ గా గుర్తించడం చాలా గర్వకారమైన రోజని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మనోజ్ కుమార్ మాట్లాడుతూ. భారతదేశ నిర్మాణానికి యువత కీలక పాత్రధారులు,చెడు అలవాట్లకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఆదివాసీ సమాజం ఆయన అడుగుజాడల్లో నడిచి ఉద్యమ స్ఫూర్తితో వారి ఆశయల సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామస్తులు గ్రామ పీసా మొబిలైజర్ కనక యాదోవ్ రావ్, సోయం రాజు,కనక భరత్,లచ్చు,ప్రభు, కాశీరామ్,చందు. మరియు హైమన్ డార్ఫ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి త్రీవ గాయలు

**తిర్యాని,నవంబర్ 15 సూర్య మేజర్ న్యూస్**

దిచక్రవాహనం అదుపు తప్పి ఒకరికి త్రీవ గాయలు అయిన సంఘటన మండలంలోని శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మొర్రిగూడ పంచాయతీ పరిధిలోని లచ్చుగూడ గ్రామానికి చెందిన కోర్పెత తిరుమన్రావు తిర్యాణి నుంచి మొర్రిగూడ వైపుకు వెళ్తుండగా పాత సమ్మక్క గద్దల వద్ద దిచక్ర వాహనం అదుపు తప్పి కిందపడటంతో ముఖంపై త్రీవ గాయాలు అయ్యాయి. స్థానికులు గుర్తించి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



## వివేకవర్ధిని డిగ్రీ,పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు

**మంచిర్యాల టౌన్,నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వివేకవర్ధిని డిగ్రీ, పీజీ



కళాశాలలో ఉద్యోగం అవకాశల కోసం అప్గ్రేడ్ వారి సహకారం తో హెచ్డిఎఫ్సి బ్యాంక్, ముత్తూట్ ఫిన్ కార్పొ లాలో శాశ్వత ప్రాతిపాదికన బ్యాంకులలో నెల కు 20,000 పైన జీతభత్యాలు అందుకొనే అవకాశం ఉంది అని కరస్పాండెంట్ డా. చంద్రమోహన్ గౌడ్ ఉదారి,కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. శ్రీనివాస్ పత్రిక ప్రకటన లో శుక్రవారం తెలిపారు. ఏదైనా డిగ్రీ లేదా బిటెక్ లో 50% మార్కులు కలిగివుండి 1994-2004 మధ్య జన్మించి 30 సంవత్సరాలు లోపు వయసు ఉన్నవారు అర్హులు. వివరాలకు 8106764653,70953 81280 లను సంప్రదించగలరని,నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల కరస్పాండెంట్ కోరారు.

## నిరుపేదలకు,అభాగ్యులకు రగ్గులు (దుప్పట్లు)పంపిణీ

**లోకేశ్వరం,నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

జాదవ్ నిర్విన్ షణ్ముఖ్ తన పుట్టినరోజు,దాతలు సుబ్బలక్ష్మి,వినోద్ కుమార్,మహమ్మద్ ఖైరొద్దిన్,దేవేందర్,దాసరి ప్రవీణ్,చింతా



వెంకటేష్ ల సహకారంతో దాదాపు 33 మంది అభాగ్యులకు నిజమాబాద్ పట్టణంలో రైల్వే స్టేషన్లో,ఫుట్ పాత్ ల పైన నివసించే అభాగ్యులకు మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ యం. ఆంజనేయులు రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం. సుకుమార్ పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి స్వల్ప గాయాలు

**ముధోల్, నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ మండల కేంద్రంలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బ్రహ్మన్ గావ్ గ్రామానికి చెందిన భూమన్న అనే వ్యక్తి ముధోల్ వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అదుపుతప్పి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 అంబులెన్స్ సమాచారం అందజేయడంతో సకాలంలో స్పందించిన 108 టెక్నిషన్ మాధవ్, పైలట్ గౌతమ్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందజేశారు. అనంతరం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## సమగ్ర కుల జనగణనలో ఇబ్బందులు రాకుండా చూడాలి- బీసీ హక్కుల నేత సుంకెట పోశెట్టి

**భైంసా టౌన్,నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్లో బీసీలకిచ్చిన మాటకోసం బీసీలకు 42శాతం స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ లు అమలు చేస్తామన్న హామిని నెరవేస్తున్నందుకు ధన్యవాదాలు చెపుతూ,బీసీ ఉపకులాల జనాభా,ఇతర సామాజిక వర్గాల వారి జనాభాకు ప్రాధాన్యమిస్తూ మిగతా సమాచరన్ని గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేలో తీసుకున్న సమాచారాన్ని,నేటి ప్రభుత్వం వాడుకోవాలని,అంతే తప్ప ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలంగాణా బీసీ ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ విధానాన్ని పాటిస్తే అటు ప్రజలు,ఇటు ప్రభుత్వానికి పని సులభంగా జరుగుతుందని, ఈవిషయం పై ఎన్యుమారెటర్లకు ఆదేశాలు జారీ చేయాలనీ అన్నారు.



## ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందడి

**మందమర్రి, నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్.**

శివ కేశవులకు ప్రీతిపాత్రమైన కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని పట్టణంలోని వివిధ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. శివనామస్మరణతో దేవాలయాలు మార్మోగాయి. శుక్రవారం తెల్లవారు జామునే మహాన్యాస, ఏకాదశ పూర్వక రుద్రాభిషేకాలతో పూజలు ప్రారంభం కావడంతో, పూజలు చేసేందుకు భక్తులు తరలిరావడంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం, అయ్యప్ప ఆలయంతో పాటు యాపల్ శివాలయంలో తెల్లవారు జామునే భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి దీపారాధన సర్వ శ్రేష్టమైనదిగా, దానం చేస్తే సకల పాపాలూ తొలగి మోక్షం కలుగుతుందని భావించి ఆలయ సన్నిధిలో మహిళా భక్తులు శివనామస్మరణ చేస్తూ 365 ఒత్తులతో కార్తీక దీపాలు వెలిగించి దీపోత్సవం చేసి ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాముహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, అభిషేకాలతో స్వామి వారికి మారేడు దళాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగణంలోనీ ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. అలాగే పట్టణంలోని స్టేషన్ రోడ్ లోని బ్రహ్మంగారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గిరిజనుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యము

**ఉట్నూర్,సూర్య మేజర్ న్యూస్**

బిర్సాముండా 150వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉట్నూర్ లోని ఐటిడిఎ కేబీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో గిరిజన గౌరవ దినోత్సవ సమారోహం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈవేడుకల్లో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని 100 జిల్లాల గిరిజనులను ఉద్దేశించి మాట్లాడిన సందేశాన్ని దృశ్యమాలిక ద్వారా అధికారులు, గిరిజన ప్రజలు తిలకించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. గిరిజన ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు దర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. దేశవ్యాప్తంగా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద జిల్లాలో మొదటి దశగా ఎంపికైన 31 ఆవాసాలను అభివృద్ధి పర్చే దిశగా అధికారులు ప్రాధాన్యతపరంగా పనులు చేపట్టాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో జీవనోపాధి, త్రాగునీరు, వైద్య సౌకర్యంతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యువరాజ్ మర్మాట్, ఏపీవో వసంతరావు, ఏపీఓ పివిటి జి మనోహర్, జిల్లా అదనపు వైద్య ఏజెన్సీ అధికారి కుడుమెత మనోహర్, పి హెచ్ ఓ సందీప్ కుమార్, జేడీఎం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మాటేగాం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం

**భైంసా రూరల్,నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవం,స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బాలలే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు నేర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిని, ఉపాధ్యాయులు జాదవ్ రవి,భూమేష్,పాఠశాల విద్యార్థులు ఉన్నారు.

## నిర్మల్ జిల్లా కేంద్రంలో పర్యటించనున్న రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఎ ఫహీం.

**నిర్మల్ నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఎ ఫహీం శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శుక్రవారం తెలిపారు. రేపు ఉదయం 8.30 గంటలకు మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లా నుండి ఆదిలాబాద్ మీదుగా మధ్యాహ్నం రెండు గంటలకు నిర్మల్ చేరుకుంటారని సోఫీ నగర్, ద్యాగవాడలో గల అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు చైర్మన్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లాలో గ్రూప్-3 పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్త్

### - జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు

**నిర్మల్ నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఈ నెల 17, 18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. అందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.గ్రూప్-3 సర్వీసెస్ పరీక్షల కోసం జిల్లాలో నిర్మల్ పట్టణంలో 24 పరీక్షా కేంద్రాలు నామినేట్



చేయబడ్డాయి. మొత్తం జిల్లాలో 8124 మంది పరీక్షకు హాజరుకానున్నారు. పటిష్టమైన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు కూడ గుమికుడి ఉండవద్దు. జిరాక్స్ సెంటర్, ఇతర దుకాణాలు మూసి ఉంచాలి. ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా , పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు. మొత్తం జిల్లాలో 200 మంది పోలీస్ అధికారులతో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింద. ఇట్టి బందోబస్త్ లో పాల్గొంటారు అని ఎస్పీ తెలిపినారు.గ్రూప్-3 సర్వీసెస్ పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్షలకు సంబంధించిన నియమ,నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని, పరీక్ష కేంద్రాలకు చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డైల్ 100 కు గాని సంప్రదించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది.

## వెల్మల్ బొప్పారం పాఠశాల విద్యార్థికి రాష్ట్ర స్థాయి బహుమతి

**సోన్,నవంబర్15 సూర్య మేజర్ న్యూస్:**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో కథ రచన,వచన కవిత, పద్య కవిత మరియు చిత్రలేఖన విభాగాల్లో పోటీలను నిర్వహించింది. ఇట్టి పోటీలలో కథ రచనలో సోన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్మల్ బొప్పారం లో పదవ తరగతి చదువుతున్న మోత్కూరి శరణ్య ప్రత్యేక బహుమతిని గెలుచుకుంది. ఈ బహుమతిని తెలంగాణ సారస్వత పరిష త్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి చేతుల మీదుగా బహుమతి స్వీకరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాలం విద్యాసాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా మోత్కూరి శరణ్య గైడ్ టీచర్ కొండూరు పోతన్న ను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బి.గోదవరి పాఠశాల ఉపాధ్యాయులు సాహిత్య అభిమానులు అభినందనలు తెలియజేశారు.

## టీఎన్జీవో స్టేట్ ప్రెసిడెంట్‌ను సత్కరించిన ఏఈఓ ల ఐక్య వేదిక అధ్యక్షుడు

**నిర్మల్,నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ జిల్లా పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఇటిక్యాల వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేస్తూ ఇటీవల తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నికైన రాజ్ కుమార్ శుక్రవారం రోజున జిల్లా కేంద్రం లోని టీఎన్జీవోస్ భవనంలో మర్యాద పూర్వకంగా కలిసి వారికి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాల్సిందిగా టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడిని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ ల ఐక్య వేదిక సభ్యులు హర్షిత,ఉమేష్,శ్రీనివాస్,సంతోష్,పవిత్ర తదితరులు పాల్గొన్నారు.



## విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృతి

### - ప్రభుత్వం ఆదుకోవాలని పాడిరైతు వేడుకోలు

### - అటవీశాఖ అధికారులకు పట్టదా !

**మందమర్రి, నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్.**

వన్య ప్రాణుల కోసం అటవీ ప్రాంతంలో అమర్చిన విద్యుత్ ఉచ్చు తగిలి రెండు పాడి గేదలు మృతి చెందాయి. మండలంలోని సారంగపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కోసం వేటగాళ్ళు అమర్చిన ఉచ్చులో విద్యుత్ షాక్ గురై రెండు పాడి గేదెలు మృతి చెందాయి. వివరాల్లోకి వెళితే.. మందమర్రి మండలంలోని సారంగపల్లి అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం మేతకు వెళ్లిన గేదెలు రెండు రోజులుగా తిరిగి ఇంటి దారి పట్టక పోవడంతో, గ్రామంలోని అటవీ ప్రాంతంలో బాధిత పాడి రైతు ఇందూర్ శంకర్ తన గేదెల ఆచూకీ కోసం అటవీ ప్రాంతంలో గాలించగా శుక్రవారం రెండు గేదెలు విద్యుత్ షాక్ తగిలి మృతి చెంది కనిపించాయని బాధిత పాడి రైతు విలపించాడు. అటవీ ప్రాంతంలో వేటగాల్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి గేదెలు మృతి చెందాయని గేదెల విలువ సుమారు 2 లక్షలు వరకు ఉంటుందని, గేదెలు మృతి చెందడంతో తమ జీవనాధారం కోల్పోయామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశాడు.

### అటవీశాఖ అధికారులకు పట్టదా !

వన్యప్రాణుల కోసం వేటగాళ్లు ఏర్పాటుచేసిన విద్యుత్ ఉచ్చులు మనుషుల ప్రాణాలనే కాక పశువుల ప్రాణాలను హరిస్తున్నాయి. ఇటీవల ఇదే గ్రామానికి చెందిన యువకుడు విద్యుత్ ఉచ్చులో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయిన ఘటన అక్కడి ప్రజలు ఇంకా మరువనే లేదు. తరచూ ఇలా చిక్కుకుని జంతువుల, మనుషుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. అడవి పందులు, దుప్పులు, జింకల కోసం అమర్చిన విద్యుత్ ఉచ్చులో ఎవరో ఒక్కరు బలవుతూనే ఉన్నా వేటగాళ్లపై అటవీ అధికారులు కఠినంగా వ్యవహరించకపోవడంతో యదేచ్ఛగా వన్యప్రాణుల వేట జరుగుతుంది. కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం వల్లే వారి ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## భూగర్భ జలాలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది

### - కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిత.

**నిర్మల్ నవంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

భూగర్భ జలాలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిత తెలిపారు.నారీ శక్తిసే జల్ శక్తి కార్యక్రమంలో భాగంగా, గురు, శుక్రవారాలు (నిన్న, ఈరోజు) జిల్లాలో వివిధ గ్రామాల్లో సాంకేతిక అధికారి సుశాంత్ కుమార్ తో కలిసి పర్యటించి భూగర్భ జలాల సంరక్షణకు చేపట్టిన చర్యలను పరిశీలించారు. నిన్న సోన్ మండలంలోని వివిధ గ్రామాలలో నీటి సంరక్షణ చేపట్టిన చర్యలను పరిశీలించారు. ఈరోజు లక్ష్మణచందా మండలం చామన్ పల్లి, పొట్టపల్లి గ్రామాలలో పర్యటించి, నీటి సంరక్షణ చర్యలు, మొక్కల పెంపకం, ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులు పరిశీలించి నీటి సంరక్షణకు చేపట్టిన చర్యలను ప్రశంసించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో జిల్లా మెరుగైన స్థానంలో ఉండడం గొప్ప విషయం అని కొనియాడారు. అనంతరం జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను సందర్శించి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాలో ప్రత్యేకమైన కొయ్య బొమ్మల తయారీ కేంద్రాన్ని సందర్శించి హస్తకళలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, మహిళా సంఘాల సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

